మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మంగళవారం TUESDAY 29.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 | సంచిక (Issue): 324 | వెల (Price) రూ.6.50

మంగళ వారం, సూర్యోదయం: 5-51, సూర్యాస్తమయం: 6-36. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: విదియ సాయంత్రం 5-31 వరకు. నక్షత్రం: కృత్తిక సాయంత్రం 6-47 వరకు. వర్జ్యం: ఉదయం 8-11 నుంచి ఉదయం 9-35 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-59 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-24 నుంచి ఉదయం 9-15 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-39 నుంచి సాయంత్రం 6-04 వరకు.

సభ పేరు: బీఆర్ఎస్ రజతోత్సవ సభ
జరిగిన తేదీ: ఏప్రిల్ 27, 2025
ప్రాంతం: ఎల్కతుర్తి, హనుమకొండ

కేసీఆర్ ప్రసంగాన్ని మొత్తంగా వీక్షించినవారు: 1.5 కోట్ల మంది
టీవీల్లో వీక్షించిన వారు: 1.2 కోట్ల మంది
యూట్యూబ్‌లో లైవ్‌లో వీక్షించిన వారు: 12 లక్షలు
ఎక్స్, ఎఫ్‌బీలో లైవ్‌లో వీక్షించినవారు: 3 లక్షలు

సభలో ప్రత్యక్షంగా వీక్షించినవారు: 15 లక్షల మందికి పైగా (గ్రోక్, చాట్‌జీపీటీల అంచనా.. అంతకంటే ఎక్కువ ఉంటుందని రాజకీయ విశ్లేషకుల అంచనా)

బీఆర్ఎస్ రజతోత్సవ సభ రికార్డ్!

అతిపెద్ద జన సమీకరణ.. దేశీయంగానూ ఆల్‌టైమ్ రికార్డ్ > 2

ఏమి జనం.. సంచలనం

అవును నిజమే కేసీఆర్ చెప్పింది సత్యం

సభలో కేసీఆర్ మాటలకు రైతుల ప్రతిస్పందన

ఉద్యమ ప్రస్థానం.. పదేండ్ల అభివృద్ధిపై వివరించిన బీఆర్ఎస్ అధినేత

హామీలిచ్చి మాట తప్పిన కాంగ్రెస్‌పై నిప్పులు

ప్రతి మాటకూ స్పందించిన అన్ని వర్గాల ప్రజలు

బీఆర్ఎస్ రజతోత్సవ సభ వేదికగా పార్టీ అధినేత కేసీఆర్ చెప్పిన మాటలను సభకు తరలివచ్చిన రైతులంతా శ్రద్ధగా విన్నారు. పదేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులు, తెచ్చిన వెలుగులను కేసీఆర్ ప్రస్తావిస్తుండగా 'అవును నిజమే'నంటూ మాట కలిపారు. కాంగ్రెస్ హామీ లిచ్చి తప్పింది నిజం కాదా? అని కేసీఆర్ నిలదీసిన ప్రతి సందర్భంలోనూ ముమ్మాటికీ నిజమేనంటూ ప్రతిస్పందించారు. సమైక్య పాలనలో తెలంగాణ ఎంతటి వివక్షకు గురైందో, తెలంగాణ ఉద్యమాన్ని ఎందుకు ఎత్తుకోవాల్సి వచ్చిందో చెప్పినప్పుడు నాటి పరిస్థితులను తలుచుకుంటూ మథనపడ్డారు.

ఆదివారం.. ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగిస్తున్నారు. అక్కడే ఉన్న ఓ రైతు కేసీఆర్ ప్రసంగాన్ని శ్రద్ధగా వినడమే కాదు.. ఆయన మాటలను ప్రస్తుత పరిస్థితులకు అన్వయిస్తూ.. ప్రతిస్పందించారు.

కేసీఆర్: కరంటు కోసం 35 ఏండ్లు బాధపడ్డం. నా బాయికాడ కూడా మోటర్లు కాలినయి. కానీ బీఆర్ఎస్ వచ్చినంక, నేను ముఖ్యమంత్రి అయినంక ఒక్క యాడాదిల కరంటు బాధలు పోలేదా.. మోటర్లు నడవలేదా?

రైతు: నడిశినయి

కేసీఆర్: రెప్పపాటు కరంటు పోకుండా 24 గంటలు ఇయ్యలేదా?

రైతు: నిమిషం కూడా పోలే.

కేసీఆర్: మా అంత శిపాయిలు లేరనేటోళ్లకు కేసీఆర్ మంచిగ ఇచ్చిన కరంటు మీకెందుకు ఇయ్యశాతనైతలేదని అడుగుతున్న.

రైతు: వాడు ఇయ్యడు.. ఆ రేవంత్‌రెడ్డి ఇయ్యడు.

కేసీఆర్: ఎందుకు ఇయ్యాల ప్రజల గోస పుచ్చుకుంటున్నరు?

రైతు: అవును.

కేసీఆర్: మోటర్లు కాలుతున్నయి.. ట్రాన్స్‌ఫార్మర్లు కాలుతున్నయి.

రైతు: అవును.. కాలుతున్నయి.

కేసీఆర్: లంచాలు పెరుగుతున్నయి.

రైతు: అవును.

> 3వ పేజీలో

అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే

వరంగల్ సభకు పోటెత్తిన జనమే నిదర్శనం

కేసీఆర్ ప్రసంగానికి ప్రజల స్పందన అద్భుతం

విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు: కేటీఆర్ > 3

పోలీసుల పైసావసూల్!

ఎన్నడూ లేనివిధంగా సభకు యూజర్ చార్జీలు వసూలు చేసిండ్రు.. భారీగా ట్రాఫిక్ జామ్ చేసిండ్రు > 3

ఆదివారమూ ఆర్టీసీల డ్యూటీ : ఎమ్మెల్సీ పోచంపల్లి

సభను సక్సెస్ చేసిన అందరికీ వందనం : దాస్యం

చరిత్రాత్మక సభలకు వేదిక వరంగల్ : సుదర్శన్‌రెడ్డి

రైతు+యూత్= రజతోత్సవం

కదం తొక్కిన యువత, రైతు.. కేసీఆర్ ప్రసంగానికి జనం ఫిదా

కూలగొట్టకుంటే బతకలేం సారు అంటూ రైతు ఎల్లయ్య స్పందన

తులం బంగారంపై మాట్లాడాలని కేసీఆర్‌కు సంగమ్మ సూచన

సీఎం.. సీఎం అని యువత నినాదాలు.. వారించిన కేసీఆర్

(ఎల్కతుర్తి సభా ప్రాంగణం నుంచి నమస్తే తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి): వరంగల్‌లో ఒక్క తీరుగా ఉక్కపోత. ఇది చాలదన్నట్టు పాలకులు ఆంక్షల కర్రలు కాళ్లకు అడ్డం పెడుతున్నారు. ఇవేమి ప్రజలను ఆపలేకపోయాయి. పోలీసులు లారీలు అడ్డంపెట్టారు. అయినా యూత్, రైతు కదం తొక్కుకుంటా ఎల్కతుర్తి దారికి ఎగబడ్డారు. తూర్పు దిక్కు కేయూ జంక్షన్ నుంచి హసన్‌పర్తి మీదుగా ఎల్కతుర్తి సభా వేదిక వరకు 12 కిలోమీటర్లు.. పశ్చిమ దిక్కు వంగర వయా ముల్కనూరు నుంచి ఎల్కతుర్తి వరకు దాదాపు 14.5 కిలోమీటర్లు , పడమరలో ధర్మసాగర్ నుంచి మడిపల్లి మీదుగా ఎల్కతుర్తి వేదిక వరకు 13 కిలోమీటర్ల మేర వాహన శ్రేణి నిలిచిపోయింది. సాయంత్రం ఆరు గంటల సమయానికి దాదాపు 5 లక్షల మంది సభా వేదిక చుట్టూ మూగారు. సరిగ్గా అదే సమయానికి కేసీఆర్ హెలికాప్టర్ గాల్లో ప్రజలకు కనిపించింది. అంతే జనం ఒక్క నిమిషం వృథా చేయలేదు. ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన వాహనాలను డ్రైవర్‌కు > 5వ పేజీలో

పరిపాలన గురించి ఎవరూ పట్టించుకోరు

ఎన్నికలకు 6 నెలల ముందే దానిపై చర్చ

ప్రకటించిన పథకాలను గాడిన పెడతం

రాహుల్‌గాంధీతో మంచి రిలేషన్ ఉన్నది

'కగార్'పై అధిష్ఠానానిదే తుది నిర్ణయం

మీడియాతో చిట్‌చాట్‌లో రేవంత్‌రెడ్డి

కేకేతో కలిసి జానారెడ్డి ఇంటికి సీఎం

హైదరాబాద్, ఏప్రిల్ 28(నమస్తే తెలంగాణ): ఎన్నికలకు చివరి ఆరు నెలల ముందే పాలనపై చర్చ జరుగుతుందని, అప్పటి వరకు ఎవరూ పట్టించుకోరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సీనియర్ నేత కేకేతో కలిసి సోమవారం మరో సీనియర్ నేత జానారెడ్డి ఇంటికి వెళ్లిన రేవంత్‌రెడ్డి ఆయనతో > 8వ పేజీలో

ఉత్తమ్, వెంకట్‌రెడ్డిది సీఎం స్థాయి

నల్లగొండ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు అసాధ్యులు

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు > 11

బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్ బెంబేలు! > 6

దిక్కుతోచని స్థితిలో లీడర్, క్యాడర్

ఇక తమ పని ఖతమేననే నిర్ణయానికి వచ్చేసిన అధికార పార్టీ నేతలు

కేసీఆర్ ప్రకటనతో రాజకీయ ప్రకంపనలు! > 5

మావోయిస్టులతో చర్చల అంశం మరోసారి తెరపైకి.. స్వాగతించిన పౌరహక్కుల సంఘాల నేతలు

యాదాద్రి పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

మొదటి యూనిట్‌లో బాయిలర్ వద్ద కాలిపోయిన కేబుళ్లు

గ్యాస్కెట్ ఒత్తిడికి గురై ఆయిల్ లీక్ కావడంతో ప్రమాదం > 11

పర్యవేక్షణ లోపమే కారణమా?

అభ్యర్థుల సంఖ్య పెరిగింది నిజమే!

లెక్కింపులోనే తేడా వచ్చింది

ఒకే సెంటర్ నుంచి ఎక్కువమంది ఎంపికవడం తప్పు కాదు

గ్రూప్-1పై అప్పీల్ పిటిషన్‌లో టీజీపీఎస్సీ

హైదరాబాద్, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 మెయిన్‌కు హాజరైన అభ్యర్థుల్లో తొలుత ప్రకటించిన సంఖ్యకు తుది జాబితాకు మధ్య 10 మంది పెరిగిన మాట వాస్తవమేనని టీజీపీఎస్సీ అంగీకరించింది. తొలుత ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య కంటే ఆ తరువాత శాస్త్రీయంగా సేకరించిన వివరాలను బేరీజు వేశాక ఆ సంఖ్య మరో పది పెరిగిందని హైకోర్టుకు తెలియజేసింది. గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఈ నెల 17న సింగిల్ జడ్జి జారీచేసిన మధ్యంతర > 12వ పేజీలో

• ధాన్యం కొంటరా? కొనరా?.. రోడ్డెక్కిన రైతన్నలు

వడ్ల కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యంపై మండిపడుతూ రాష్ట్రంలో రోజుకోచోట రైతులు ఆందోళనకు దిగుతున్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కామారెడ్డి -కరీంనగర్ ప్రధాన రహదారిపై సోమవారం ధర్నా చేస్తున్న సింగారం గ్రామ రైతులు > 6

వడ్లు అమ్మేందుకు నిరీక్షణ

వడదెబ్బతో రైతు మృతి > 6

ఇప్పటికి రాలిన మట్టిపూలు 486

ఇద్దరు రైతుల బలవన్మరణం

పంట ఎండిందని ఒకరు

అప్పుల బాధతో మరొకరు

ముఖ్యమంత్రి ఊరు.. రైతుల్ని ముంచారు

కొండారెడ్డిపల్లి అన్నదాతలపై బండ

పేదల భూముల్లో పేద్ద(ల) రహదారి

ఇంతపెద్ద రోడ్డు ఎందుకు?

వ్యవసాయం చేసుకుని బతికేటోళ్లం. ఆస్తులు లేవు, వ్యాపారాలు లేవు. రెక్కాడితేనే డొక్కాడుతుంది. ఉన్నదే రెండెకరాల పొలం. అందులో నుంచి రోడ్డు పోయింది. పొలం కన్నా ఏడెనిమిది మీటర్ల ఎత్తున రోడ్డు ఉంది. పొలంలోకి పోయేందుకు దారి లేకుండా పోయింది. ఎవర్ని అడిగినా పట్టించుకోవడం లేదు. భూమి పోయినందుకు డబ్బులు వస్తాయని మా ఊరి పెద్ద మనిషి చెప్పాడు. ఇప్పుడేమో రావంటున్నారు. మాలాంటి పేదల పొట్టలు కొట్టి ఎవరేం బాగుపడుతారు. రోడ్డులో పోయిన భూమికి డబ్బులు ఇవ్వాలి. పొలంలోకి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయాలి. అయినా ఎవరు అడిగారని ఇంత పెద్ద రోడ్డు వేస్తున్నారు.

- పరశురాములు, రైతు, తాండ్రగ్రామం, నాగర్‌కర్నూల్ జిల్లా

6 కిలోమీటర్ల పొడవునా 4 లేన్ల రోడ్డు

నోటీసులు లేవు.. భూసేకరణ జాన్తానై

పంట పొలాలు పోతున్నా పరిహారం నిల్

పనులకు ముందు సీఎం మనోడే అన్నారు

పూర్తయ్యాక నేడు ఫోన్లు ఎత్తడం లేదు

కన్నీరుమున్నీరవుతున్న కర్షకులు

సీఎం సొంతూరులో రైతుల దీనస్థితి

కల్వకుర్తి, ఏప్రిల్ 28: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంతూరుకు వేస్తున్న నాలుగులేన్ల రోడ్డు రైతులకు కన్నీరుతెచ్చి పెడుతున్నది. భూసేకరణ చేయకుండా, రైతులను ఒప్పించకుండా, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఏకపక్షంగా మొదలుపెట్టిన రహదారి పనులతో కర్షకులు ఆగమవుతున్నారు. రోడ్డు వెడల్పు > 6వ పేజీలో

ఆర్థిక ఇబ్బందులతో కాంట్రాక్టర్ ఆత్మహత్య

పాల్వంచ నవభారత్ పవర్ ప్లాంట్‌లో ఘటన > 8